దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాంపల్లి : పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. టీఎం–33 మాడ్యుల్‌లో ఉన్న పార్టీషన్, సక్సేషన్ తదితర భూములకు సంబంధించిన అన్ని కేసులను వేగవంతం చేసి పరిష్కారం చూపాలన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారం అయ్యే వాటికి ఆర్ఐ, సర్వేయర్లు దరఖాస్తుదారుడితో పాటు క్షేత్ర స్థాయికి వెళ్లి జియో కోఆర్డినేటర్స్‌తో వివరాలను సమర్పించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ స్వర్ణకుమారిని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన తుంగపాడు, గౌరారం రైతులు నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డిలతో మాట్లాడి వారి భూసమస్యల దరఖాస్తులను పరిష్కరించారు. పలు దరఖాస్తుల పరిష్కారం కోసం ఆర్డీఓతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారం చూపాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ జి.దేవసింగ్, ఎంపీడీఓ స్వర్ణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.


దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని సుభాష్ విగ్రహం నుంచి గొల్లగూడ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనులు చేయడంతో వాహనదారుల ఇబ్బందులు తొలగనున్నాయని అన్నారు. నాలుగు వరుసల రోడ్డు నిర్మిస్తున్నామని, దీని ద్వారా ప్రజా రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. రోడ్డు పనులు త్వరగా చేపట్టి సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, నాయకులు ఇబ్రహీం, సందీప్‌గౌడ్, బాబా, కలీం, జానయ్య పాల్గొన్నారు.


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

క్లుప్తంగా

నేడు డయాలసిస్ కేంద్రం ప్రారంభం

మర్రిగూడ : మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐదు బెడ్ల డయాలసిస్ సెంటర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శంకర్‌నాయక్ గురువారం తెలిపారు. ఈ ప్రాంతంలోని డయాలసిస్ రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ : పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని, అదే విధంగా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..



కలెక్టర్ త్రిపాఠికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న సభ్యులు


కట్టంగూర్ : తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్‌ఎస్‌ఏ) ఆధ్వర్యంలో గురువారం నల్లగొండలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి, అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి అమరేందర్, రెవెన్యూ డివిజనల్ అధికారి అశోక్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద ప్రజల, విద్యార్థుల సహాయార్థం రూ.13,775 విలువ చేసే బ్లాంకెట్లు, నోటు పుస్తకాలను కలెక్టర్‌కు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిగిరి కుమార్‌రెడ్డి అందజేశారు. వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రామకృష్ణ, డీటీ సుకన్య, బిట్ల వరప్రసాద్, మల్లిఖార్జున్, సంధ్య, అలివేలు, రాజు తదితరులు ఉన్నారు.

ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డ్వాబ్


ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న డ్వాబ్ ప్రతినిధులు


నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ను గురువారం డ్వాబ్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు అర్చకుల ఆశీర్వచనం


ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబానికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

నకిరేకల్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులకు వారి స్వగృహంలో గురువారం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు.

పాఠశాలకు వాలీబాల్ కిట్ బహూకరణ


హెచ్‌ఎం రమకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న జీపీ కార్యదర్శి ఉపేందర్

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉపేందర్ వాలీబాల్ కిట్ బహూకరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమ జీపీ సెక్రటరీకి అభినందనలు తెలిపి మాట్లాడారు. క్రీడలతో విద్యార్థుల మధ్య స్నేహభావంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. పాఠశాలకు దాతలు అందించే సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

గోదాదేవి అమ్మవారికి సారె సమర్పణ

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో 18వ పాశురం సందర్భంగా గోదాదేవికి సారెను (పట్టువస్త్రాలు, పండ్లు, పూలు, పసుపు, కుంకుమ, పిండివంటలు, గాజులు) సమర్పించారు. ఈ సందర్భంగా మేళతాళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రవచకులు భాష్యం జగన్నాథచార్యులు, ఈఓ జయరామయ్య, కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షురాలు చొక్కారపు మాధవి, కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి, మహిళా ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్ యర్రమాద సుజాత, శిరీష్‌కుమార్, మంతిన మాధవి, ఏచూరి రమాదేవి, నూకల సంధ్యారాణి, అక్కినపల్లి పద్మ, భువనగిరి భారతి, సరస్వతి, అర్చకులు, స్థానాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి సారె తీసుకువచ్చిన వికాస తరంగిణి సభ్యులు, భక్తులు

జీఓ విడుదల చేయాలని హమాలీల ధర్నా

నల్లగొండ టౌన్ : సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు ఒప్పందం ప్రకారం పెరిగిన రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సివిల్ సప్లయ్ గోదాం వద్ద రెండో రోజు కార్మికులు చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఓ విడుదల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి జీఓను విడుదల చేసి అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లా దేవేందర్ రెడ్డి, దొనకొండ వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, నాగరాజు, జానయ్య, శివ, రాంబాబు, సైదులు, శ్రీను, సోమయ్య, ఎల్లయ్య, లింగస్వామి, రామస్వామి, యాదయ్య, గిరి, జాని పాల్గొన్నారు.

చండూరు : ఒప్పందం ప్రకారం పెరిగిన సివిల్ సప్లయ్ హమాలీ రేట్ల జీఓ వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన హమాలీ కార్మికుల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కుక్కల నాగార్జున, పగిడి మర్రి రవి, ధర్మతేజ, కావలి రాజు, నాగరాజు, సురేష్, కుమార్, తదితరులు ఉన్నారు.

నకిరేకల్ : పెరిగిన హమాలీ కూలి రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని సివిల్ సప్లయ్ గోదాం ఎదుట గురువారం హమాలీ కార్మికులు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, ప్రతినిధులు శ్రీనివాస్, భద్రయ్య, అశోక్, పరమేష్, ముత్తయ్య, రవి, బాలస్వామి, సైదులు ఉన్నారు.


నల్లగొండ టౌన్ : సమ్మెలో పాల్గొన్న హమాలీ కార్మికులు

మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వండిన వంటలను పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు జాల వెంకన్న యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, జితేందర్‌రెడ్డి, నాగరాజు, కృష్ణ ఉన్నారు.

కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

గ్రామాల్లోని ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోని భూములను స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల కేంద్రాలతో పాటు ఇతర గ్రామాల్లో ఎంత ప్రభుత్వ భూమి ఉంది, ఆ భూములు ఏ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు ఉపయోగపడుతాయో అతి త్వరలో తనకు వివరించాలన్నారు. కొందరు దర్జాగా కబ్జాలు చేస్తున్నారని, వారు ఎంతటివారైనా వదిలిపెట్టొద్దని ఆదేశించారు. సమావేశంలో చండూరు ఆర్డీఓ వి.శ్రీదేవి, స్థానిక తహసీల్దార్ ఎం.నరేందర్, చండూరు మున్సిపల్ కమిషనర్ ఎండీ మునవర్‌అలీ, ఆర్ఐ నాగరాజు ఉన్నారు.

అన్ని సమకూర్చుతాం.. బాగా చదువుకోవాలి

చండూరు : పాఠశాలలో నాణ్యమైన భోజనం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందించే బాధ్యత మా ప్రభుత్వానిదని.. చదువుకోవల్సిన బాధ్యత మీదని విద్యార్థులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బోడంగిపర్తి బీసీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సమస్యలను తెలుసుకుని మాట్లాడారు. వసతిగృహంలో విద్యార్థులు చన్నీళ్లతో స్నానం చేయడం ఇబ్బందిగా ఉందని, త్వరలోనే సోలార్ హీటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కోడి శ్రీనివాసులు, చంద్రశేఖర్‌గౌడ్, వెంకన్న, తదితరులు ఉన్నారు.


మునుగోడు : హాస్టల్‌ను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే


చండూరు : బీసీ గురుకుల పాఠశాలలో వండిన కూరను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

వసతిగృహాలను సందర్శించిన ప్రత్యేక అధికారులు

తిప్పర్తి : మండలంలోని ఆదర్శ పాఠశాల వసతిగృహాన్ని మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆమె వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కేతేపల్లి : మండల పరిధిలోని మూసీ ప్రాజెక్టు వద్ద గల బీసీ బాలుర గురుకుల పాఠశాలను గురువారం రాత్రి మండల స్పెషల్ ఆఫీసర్ జె.హరీష్‌కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, బెడ్‌షీట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగమణి, పాఠశాల ప్రిన్సిపాల్ ధనమ్మ ఉన్నారు.


తిప్పర్తి : విద్యార్థినులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి

బీజేపీ బలోపేతమే లక్ష్యం

నకిరేకల్ : బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు పోతెపాక లింగస్వామి, గోలి ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన పార్టీ ఎన్నికల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గుడుగుంట్ల సాయన్న, బుడిగే సైదులు, పసునూరి సైదులు, చెనగాని రాములు, ఉప్పల నాగరాజు, కొండేటి శ్రీను, పుట్ట వెంకన్న, కందిమల్ల రాజశేఖర్ రెడ్డి, రామ్మూర్తి, సోమేశ్వర్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరం డైరీని గురువారం పట్టణంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెన్షనర్లకు ఉపయోగపడే అంశాలను డైరీలో పొందుపర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐలు క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ) : ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిగిరి వెంకట్ రెడ్డి, ఐలు రాష్ట్ర నాయకుడు అనంతుల శంకరయ్య గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాంపాటి చంద్రయ్య, పి.బ్రహ్మచారి, మామిడి ప్రమీల, సతీష్‌కుమార్, డి.నర్సాజీ, కె.అనంతరెడ్డి, జనిగల రాములు, ఎన్.గోవర్ధన్, నాంపల్లి నర్సింహ, ఎస్.యాదయ్య, బొమ్మరబోయిన వెంకన్న, జిల్లేపల్లి భాస్కర్‌రెడ్డి, మంద నగేష్, అఫ్రోజ్, ఎన్.వెంకటేశ్వర్లు, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

తిప్పర్తి : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈఓ నర్సింహ నాయక్ చేతులమీదుగా టీఎస్ యూటీఎఫ్ 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాదగిరి, జిల్లా క్రీడా కన్వీనర్ సురేందర్ రెడ్డి, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఖైరొద్దీన్, కార్యదర్శి ఆదిమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చండూరు : పట్టణంలోని ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి పాఠశాల హెచ్‌ఎం సుధారాణితో కలిసి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రామలింగయ్య, మండల అధ్యక్షుడు నాంపల్లి సైదులు, ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన సైదులు, మమత, ప్రభావతి, సంతోష, తదితరులు ఉన్నారు.

చిట్యాల : పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బడుగు అరుణ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఏశమల్ల నాగయ్య, పూర్వ అధ్యక్షుడు బొప్పన యాదయ్య, ఉపాధ్యక్షుడు రామలింగయ్య, జానకి, కోశాధికారి చంద్రశేఖర్, కార్యదర్శులు శ్రీరాములు, సత్యపాల్‌సాదిక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం మాధవి పాల్గొన్నారు.

టీఎస్ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

మర్రిగూడ : మండల కేంద్రంలో టీఎస్‌పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సంఘం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాల్వాయి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, హెచ్‌ఎం స్వరూపరాణి, రామతులసీ, మాలతి, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, భాగ్యలక్ష్మి, వెంకటయ్య, భిక్షమయ్య, అల్వాల్‌రెడ్డి, సుమన, సక్కుబాయి, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని పీఆర్‌టీయూ భవనంలో గురువారం ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోసంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు ఎనుగుల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గోనె అయ్యపురెడ్డి, చిక్కుళ్ల మధనయ్య, సత్యనారాయణ, ఇద్దయ్య, సామ రామచంద్రారెడ్డి, వెంకన్న, అంజయ్య ఉన్నారు.


నల్లగొండ టూటౌన్ : డైరీని విడుదల చేస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


రామగిరి(నల్లగొండ) : మినీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు


నార్కట్‌పల్లి : పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు


చండూరులో యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సుధాకర్‌రెడ్డి

ఏబీ బర్ధన్‌కు ఘన నివాళులు

నల్లగొండ టౌన్ : సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత ఏబీ బర్ధన్ ఆశయాలను కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. గురువారం బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్మికవర్గం, రైతాంగ అనేక ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించి దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను చేసిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి, ఎల్.శ్రవన్‌కుమార్, పబ్బు వీరస్వామి, బి.వెంకటేశ్, వెంకన్న, లెనిన్, అంకులయ్య పాల్గొన్నారు.


ఏబీ బర్ధన్‌కు నివాళులర్పిస్తున్న నెల్లికంటి సత్యం

ప్రభుత్వ భూముల పరిశీలన


ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీదేవి

మర్రిగూడ : మండలంలో సోలార్ పవర్‌ప్లాంట్ ఇండస్ట్రీయల్ కారిడార్ జీసీసీ సంస్థల ఏర్పాటు కోసం గురువారం మండలంలోని పలు గ్రామాల్లో గల ప్రభుత్వ భూములను చండూరు ఆర్డీఓ వి.శ్రీదేవి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. మండలంలోని మర్రిగూడ ఖుదాబాక్షపల్లి, కొండూరు, దామెరభీమనపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పరిశీలించి సంస్థలను నెలకొల్పేందుకు ప్రణాళికలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలు అందించాలని సర్వేయర్ రవికి సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ ఉన్నారు.

కేసులు నమోదు చేయాలి

నల్లగొండ టౌన్ : సీఎంఆర్ కాలేజీ బాలికల హాస్టల్‌లో వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేస్తున్న వారిపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాలేజీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికోల దీపెందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కళాశాలపై తనిఖీలు చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, బోళ్ల నాగరాజు, వనం వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

టీజీఓ జిల్లా కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్ : పట్టణంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల (టీజీఓ) సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎండీ ముజిబుద్దిన్, అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.అమరేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎండీ ఇస్మాయిల్, జి.వెంకటేశ్వర్లు, ఎం.చరిత, కార్యదర్శిగా జి.బాలరాజ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఎండీ అక్తర్‌పర్వేజ్, ప్రవీణ్‌కుమార్, ఆర్.కనకదుర్గ, కోశాధికారిగా కె.సందీప్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎండీ మహమూద్‌అలీ, ప్రచార కార్యదర్శిగా ఎండీ హనీఫ్, కార్యాలయ కార్యదర్శిగా ఎండీ జాకీర్‌అలీ, కల్చరల్ సెక్రటరీగా జె.కాశీం, క్రీడల కార్యదర్శిగా డాక్టర్ ఎస్.రాజారాం, కార్యవర్గ సభ్యులుగా వి.శివకుమార్, రవీందర్, బి.ప్రసాద్, ఎస్.శ్రవన్‌కుమార్ ఎన్నికయ్యారు.

మోడల్ టెస్ట్‌తో తప్పులను సరిదిద్దుకోవచ్చు

రామగిరి(నల్లగొండ) : మోడల్‌టెస్ట్‌లు రాయడంతో తప్పులను సరిదిద్దుకోవచ్చని మైత్రి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పాముల అశోక్ అన్నారు. గురువారం టెట్ విద్యార్థులకు మోడల్ టెస్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం పేపర్ 1, 2 పరీక్షను నిర్వహించామన్నారు. శుక్రవారం కూడా పరీక్ష ఉంటుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనవరి 5న నవోదయ ప్రవేశ పరీక్ష రాసే 5, 8వ తరగతి విద్యార్థులకు ఉచిత అవగాహనతో పాటు మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకుడు బొబ్బిలి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన సేవాభారతి కార్యకర్తలు

రామగిరి(నల్లగొండ): నిరాధరణకు గురై నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలు కొద్ది రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు సేవాభారతి హెల్ప్ డెస్క్ ద్వారా కొద్ది రోజులుగా సహాయం అందిస్తున్నారు. గురువారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో సేవాభారతి కార్యకర్తలు వృద్ధురాలికి దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, సేవాభారతి కార్యకర్తలు భీమనపల్లి శ్రీకాంత్, సైదులు, వీరేశం, గణేష్, యోగి, ఎలేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.


దహన సంస్కారాలు చేస్తున్న సేవాభారతి సభ్యులు

రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగుల ర్యాలీ

నల్లగొండ టౌన్ : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులు దీక్షల్లో భాగంగా 24వరోజు గురువారం కలెక్టర్ కార్యాలయం నుంచి గడియారం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారం సెంటర్‌లో మానవహారం నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. తదనంతరం భాస్కర్ టాకీస్ సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియుతంగా మహా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కృష్ణ, బి.రాజు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తమ సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కె.మహేందర్, క్రాంతికుమార్, కొండ చంద్రశేఖర్, నీలాంబరి, మంజులారెడ్డి, సావిత్రి, పుష్పలత, సాయిలు, వెంకట్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, భిక్షమాచారి, మోయిజ్, పరమేష్, నాగభూషణం, చారి, రహీం, పాండు, జానయ్య, చంద్రమౌళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

ఘనంగా అయ్యప్ప పడిపూజ

నకిరేకల్ : పట్టణ పరిధిలోని చీమలగడ్డలో గోపిశెట్టి యాదగిరి నివాసంలో గురువారం అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేష్, రాచకొండ వెంకన్నగౌడ్, కౌన్సిలర్ పల్లె విజయ్ తదితరులు పాల్గొన్నారు.


పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య